విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 09 డిసెంబరు, 2025 4 పేజీలు

శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ 15, 16 తేదీల్లో

జిల్లాలో పర్యటన: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్ర శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ ఈనెల 15, 16 తేదీలలో రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 (సోమవారం) ఉదయం 11.00 గంటలకు అమరావతిలోని వెలగపూడి శాసనసభ కమిటీ హాల్‌లో సభ్యుల అంతర్గత సమావేశం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 3.20 గంటలకు విజయవాడ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో కమిటీ సభ్యులు నెల్లూరుకు బయలుదేరుతారు. సాయంత్రం 6.04 గంటలకు నెల్లూరుకు చేరుకుని ప్రభుత్వ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. ఈనెల 16(మంగళవారం) మధ్యాహ్నం 2.00 గంటలకు నెల్లూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో ఎస్టిమేట్స్ కమిటీ 2019 -20, 2020-21, 2021-%22 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 6.00 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 7.30 గంటలకు ఒంగోలు చేరుకుని, ప్రభుత్వ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నగరంలో విశాలాంధ్ర పత్రిక పంపిణీ నిమిత్తం

ఎలక్ట్రికల్ బైక్ ను అందజేసిన డాక్టర్ అరిగెలకార్తీక్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి కుమారుడు డాక్టర్ అరిగెల కార్తీక్ నెల్లూరు నగరంలో విశాలాంధ్ర పత్రిక పంపిణీ నిమిత్తం 50 వేల రూపాయలు విలువ చేసే ఎలక్ట్రికల్ బైక్ అందజేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా విశాలాంధ్ర విలేకరుల సమావేశం నెల్లూరులోని రామకోటయ్య భవన్లో సోమవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాద్ రెడ్డి,విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూనా అజయ్ బాబుల ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ఈప్రకటన చేశారు. నెల్లూరు నగరంలో విశాలాంధ్ర పత్రిక పంపిణీ నిమిత్తం ఈఎలక్ట్రికల్ బైక్ ను వినియోగించు కోవాలని అదేవిధంగా ఈ బైక్ జిల్లా పార్టీ కార్యాలయంలోనే చార్జింగ్ చేసుకొని పార్టీ ఆఫీస్ లోనే పెట్టాలి. పార్టీ ఆఫీస్ కార్యక్రమాలనిమిత్తం విశాలాంధ్ర పంపిణీ నిమిత్తం ఈబైక్ నుఉపయోగించుకోవడం జరుగుతుంది. అని జిల్లా కార్యదర్శి అరిగెల సాయి తెలిపారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర జనరల్ మేనేజర్ హరినాథ్ రెడ్డి జిల్లా కార్యదర్శి అరిగెల సాయిని అభినందిస్తూ సత్కరించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేదని మొట్టమొదట నెల్లూరు జిల్లాలోని విశాలాంధ్ర పత్రిక పంపిణీకి బైక్ను అందజేసిన కార్యదర్శి అరిగెలా సాయి అని ఆయనను ఆదర్శంగా తీసుకొని అన్ని జిల్లాలలో కూడా ఈ విధంగా విశాలాంధ్ర పత్రిక పంపిణీకి పార్టీ కార్యదర్శులు సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు ఈ సమావేశానికి విశాలాంధ్ర నెల్లూరు జిల్లా బ్యూరో కెయాశంకర్ అధ్యక్షత వహించగా తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు జిల్లాలోని విశాలాంధ్ర విలేకరులు పాల్గొన్నారు.

మంత్రిగా చేసిన కాకాని హుందాగా మాట్లాడాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు :సర్వేపల్లి శాసనసభ్యులుగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన కాకాని గోవర్ధన్ రెడ్డి హుందాగా మాట్లాడడం నేర్చుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున యాదవ్ మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో పరిశ్రమల నుండి వచ్చే సి ఎస్ ఆర్ నిధులను ఎక్కడ ఖర్చు చేస్తున్నారు అన్న విషయం కూడా తెలిసేది కాదని అయితే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రాజెక్టుల పరిశ్రమల సిఎస్సార్ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు గిరిజనుల కాలనీలను సైతం అభివృద్ధి చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిపై నిరంతరం కాకాని గోవర్ధన్ రెడ్డి నిందారోపణలు చేయడం తగదు అన్నారు. గతంలో మంత్రిగా చేసిన కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం ఎక్కడెక్కడ ఎలాంటి అవినీతికి పాల్పడ్డారు అన్న విషయాలు అందరికీ తెలిసిందే అన్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల పలు విధాలుగా అవినీతికి పాల్పడిన దాఖలాలు అనేకం ఉన్నాయి అన్న విషయాన్ని కాకాని గుర్తుంచుకోవాలని సూచించారు. సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఎలాంటి వ్యక్తి అన్న విషయం సర్వేపల్లి ప్రజలకు తెలుసని అలాంటి వ్యక్తిపై నిందారోపణలు చేయడం మానుకోవాలని తెలిపారు. కాకాని గోవర్ధన్ రెడ్డి నిద్రలే చినప్పటినుండి నిద్రపోయే వరకు సోమిరెడ్డి, కుమారుడు రాజగోపాల్ రెడ్డి ని తిట్టడమే ధ్యేయంగా పెట్టుకోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ టిడిపి గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్, బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డిరా మ్మోహన్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు రాగాల శివకృష్ణ, పంచాయతీ వార్డు మెంబర్ ఎల్లయ్య, పైనాపురం సర్పంచ్ కావలి విజయ్ కుమార్, నాయకులు నడవడి ముత్యం గౌడ్, పటప్ప శ్రీనివాస్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో వంద పడకలతో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం

లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో 100 పడకలతో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరండ్లజే వెల్లడించారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. లబ్ధిదారులకు వైద్య సేవలను అందించడానికి నెల్లూరు జిల్లాలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి మార్చి 2019లో ప్రభుత్వం ఆమోదం తెలిపిందనేది నిజమేనా అని ఆరా తీశారు. ఆసుపత్రి కోసం జరిగిన భూసేకరణ, సిబ్బంది వసతి గృహాల కోసం అదనంగా ఒక ఎకరం భూమిని కేటాయించడం వాస్తవమేనా అని సమాచారం అడిగారు. టెండర్ ప్రక్రియ ప్రారంభంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలు, హాస్పిటల్ నిర్మాణానికి పట్టే సమయం వంటి వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి సుశ్రీ శోభా కరండ్లజే సమాధానం ఇచ్చారు. ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండు 100 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేయడానికి "సూత్రప్రాయంగా" ఆమోదం తెలిపిందన్నారు. వీటిల్లో శ్రీ సిటీలో 100 పడకల ఆసుపత్రి విషయంలో, సిబ్బంది క్వార్టర్లతో సహా 5 ఎకరాల భూమిని సేకరించారని, దీనికి 27.06.2025న జరిగిన 196వ సమావేశంలో %జు×% కార్పొరేషన్ ఆమోదించిందన్నారు. ఇక నెల్లూరు కేంద్రంగా మరో 100 పడకల ఆసుపత్రిని %జు×జ% యాజమాన్యంలోని 2 ఎకరాల స్థలంలో నిర్మించనున్నారని వెల్లడించారు. ఇక్కడ సిబ్బంది క్వార్టర్ల కోసం అదనంగా 1 ఎకరాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ భూమి అనుకూలతలు, ఇతర అంశాలు, టెండర్ల ప్రక్రియపై పరిశీలిస్తోందన్నారు

తుఫాన్ పునరావాస బాధితుల సొమ్ము దారి మళ్లిందా..?

అందలేదు అంటూ బాధితుల ఆందోళన -వెనక్కు తీసుకున్నారు అని ఫిర్యాదులు

విశాలాంధ్ర - ఉలవపాడు : గత కొన్ని రోజుల క్రితం వచ్చిన తుఫాన్ వల్ల లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కొన్ని గిరిజన కుటుంబాలను పునరావాస ప్రాంతాలకు తరలించారు. వారికి ప్రభుత్వం మనిషి కి 1000 రూపాయలు సగటున కుటుంబానికి 3000 చొప్పున ప్రకటించింది.అయితే ఆ నగదు గతంలో చేతికి అందించే వారు.కానీ ఈసారి పార దర్శకం గా ఉండాలి అని నేరుగా బాధిత కుటుంబాల ఖాతాకు జమచేశారు.అయితే అందరి అకౌంట్ లో డబ్బులు జమ కాలేదు .కొందరి ఖాతాల లో మాత్రమే జమ కావడం తో వారికి వచ్చాయి మాకు రాలేదు అని పలువురు ప్రశ్నించగా ఎక్కువ వచ్చిన వారి దగ్గర నుండి తీసుకొని అసలు రాని వారికి ఇస్తాము అని కొందరు అధికారులు మరియు కాంట్రాక్టు పని చేసే కొందరు వారి నుండి డబ్బులు వసూలు చేసి ఎవ్వరికి ఇవ్వలేదు అని బాధిత కుటుంబాలు వాపోతున్నాయి.వీటి గురించి బయటకు రాకపోవడం తో గుట్టు చప్పుడు కాకుండా నొక్కేసారు అని పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యం గా మన్నేటికోట ,ఉలవపాడు లోని పలు సంఘాలకు చెందిన వారి నుండి వసూళ్లు చేశారు అనే వాదన గట్టిగా వినిపిస్తుంది.ఇకనైనా అధికారులు జోక్యం చేసుకొని పేద వారి సొమ్ము వారికి అందేలా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించిన అధికారులు

విశాలాంధ్ర- లింగసముద్రం: గ్రామంలోని నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను ఎట్టకేలకు తొలగించారు.మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సుమారు పది ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ తీగల వల్ల గ్రామంలో పలుమార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి.మేకలు గొర్రెలు కూడా చనిపోయాయి. నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలన్నా విద్యుత్ తీగల వల్ల కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది.దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన విద్యుత్తు తీగలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.దీంతో లైన్ మార్చాలంటే ఖర్చు అవుతుందని అధికారులు చెప్పడంతో విద్యుత్ తీగల తొలగించేందుకు అవసరమైన నిధులను పంచాయతీ నుండి విడుదల చేయించేలా చొరవ తీసుకున్నారు.దీంతో పంచాయతీ నుండి నిధులు మంజూరు అవగానే విద్యుత్ అధికారులు ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించి ఊరు బయట నుండి విద్యుత్తు లైన్ ను లాగారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్న తాము అనేకసార్లు ప్రజాప్రతినిధులకు ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎట్టకేలకు మా మొర విన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు విద్యుత్ తీగలను తొలగించి మీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం నాగేశ్వరరావు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ తీగలు తొలగించేలా చేసినందుకు గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏడీఈ విజయ్ బాబు,డి ఈ వీరయ్య,ఏ ఈ ఫిరోజ్, పంచాయతీ కార్యదర్శి మాధవరావు,విద్యుత్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రీవెన్స్ డే కి ఆరు అర్జీలు

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో భూ సమస్యలపై ఆరు అర్జీలు వచ్చినట్లు, మండలంలో ఎటువంటి రెవెన్యూ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ పి.వి కృష్ణారెడ్డి తెలిపారు.

ఘనంగాసాయుధ దళాల పతాక దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సాయుధ దళాల పతాక దినోత్సవంని పురస్కరించుకొని హుండీ డ్రైవ్ ను జిల్లా సైనిక బోర్డు చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ గారు మరియు జాయింట్ కలెక్టరు గారు, హుండీ లో తమ వంతు డబ్బులు వేసి ఘనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు జిల్లాలోని సైనికులకు, మాజీ సైనికులకు, సైనికుల కుటుంబాలకు సాయుధ దళాల పతాక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు అంతే కాకుండా దేశ రక్షణలో సైనికుల త్యాగాలను వెలకట్టలేమని,వారి సంక్షేమానికి ఉపయోగించే సంక్షేమ నిధికి విరాళాలు సమీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ నిధికి రూ. 10 వేలు చొప్పున విరాళం అందజేసిన మాజీ సైనికులు మల్లిఖార్జున రావు మరియు కావలి సైనిక సొసైటీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి జిల్లా కలెక్టర్ గారు మరియు జాయింట్ కలెక్టర్ గారి చొక్కా జేబు పై గౌరవ సూచకంగా ఆర్మీ సాయుధ దళాల స్టికర్ ను అతికించి ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఇతర జిల్లా అధికారులు, ఎన్సీ సీ ఇంస్ట్రక్టర్స్ , ఎన్సీ సీ కాడిడేట్స్, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు కళాధర్, ఉపాధ్యక్షులు మేడేపల్లి రత్నయ్య ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

ఆత్మకూరు పోలీస్ కు ఎస్పి ప్రత్యేక ప్రశంసలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మానం.వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో వేగవంతంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అభినందనలు తెలుపుతూ ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందించారు.తమ స్టేషన్ సిబ్బందికి ఎస్పీ ద్వారా ప్రశంస లభించడం ఎంతో సంతోషం వ్యక్తపరుస్తూ సీఐ గంగాధర్, ఎస్ఐ లు జిలాని, సాయి ప్రసాద్ లు వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపినారు.

బస్సు ఢీ కొని చిన్నారి మృతి చెందటం విచారకరం:ఎంపి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు కోవూరు నియోజక వర్గం ఇందుకూరు పేట మండలం రాముడుపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారి కిరణ్ ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బడికి వెళ్తున్న చిన్నారిని బస్సు ఢీ కొనడం బాధాకరమని, ఈ సంఘటన ఆవేదన కలిగించిందని చెప్పారు. కిరణ్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ప్రమాదం నుంచి బయటపడిన కిరణ్ తమ్ముడు ప్రదీప్ (9) త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం కలిగించాలని కోరారు. ఇటీవలే కిరణ్ వాళ్ల నాన్న మృతి చెందారని, ఇలాంటి విషాదకర పరిస్థితుల్లో మరో ఘటన చోటుచేసుకోవడం వేదనకు గురి చేస్తోందన్నారు. భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యం, ఓర్పు ప్రసాదించాలని ప్రార్థించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నలుగురికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు

విశాలాంధ్ర బ్యూరో-(నెల్లూరు: కారుణ్య నియామకం ద్వారా నలుగురికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వులను అందించారు. తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ శాఖలలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా నలుగురికి ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందించారు. షేక్ అమిత్, కె. చందు లకు రెవిన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ గా, ఎన్. నాని కు పంచాయతీరాజ్ శాఖలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా, యు. హరీష్ కుమార్ కు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగబాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో తుమ్మా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలలో

అంగరంగ వైభవం గా ఫేర్వెల్ వేడుకలు

విశాలాంధ్ర కందుకూరు:కందుకూరు పట్టణంలోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీలి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ.. విద్యార్థినీ,విద్యార్థులకు చక్కని విలువలతో కూడిన విద్య తో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పుతూ మా విద్యాసంస్థలు అభివృద్ధి చెందడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి,ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి అనుగుణంగా చక్కటి విద్యను విద్యార్థులకు అందించడానికి,అలాగే జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.అలాగే విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు లు వారి విలువైన సందేశాలను, సూచనలను విద్యార్థులకు చక్కగా తెలియజేశారు.అనంతరం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సన్మానించి, బహుమతులు అందజేశారు.అలాగే గత విద్యా సంవత్సరంలో చదివి జాతీయస్థాయిలో అడ్వాన్స్ మెయిన్స్ ర్యాంకులు సాధించి ఐఐటి ఎన్ఐటి లలో సీట్లు పొందిన విద్యార్థినీ,విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు.అంతేకాకుండా ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయిలో ఎం పి సి %ద% బై పి సి విభాగాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షావుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు,ఇంచార్జి వెంకటరెడ్డి,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,కందుకూరు ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్స్,సిబ్బంది,డిగ్రీ కళాశాల సిబ్బంది, కనిగిరి కాలేజ్ డైరెక్టర్ రాంబాబు,కనిగిరి కాలేజ్%ద%స్కూల్ సిబ్బంది,తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నీట మునిగిన నారు పైరు సందర్శించిన కె.వి.కె. శాస్త్రవేత్త

విశాలాంధ్ర :-మనుబోలు: జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఏ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. డి. విజయ్ కుమార్ నాయక్ నీట మునిగిన నారుమడులు సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో దాదాపుగా 500 హెక్టారుల నారుమడి దిత్వా తుఫాన్ వలన నీట మునిగినది అని తెలిపారు.శాస్త్రవేత్త డా" డి.విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ నాలుగు రోజుల నుంచి పూర్తిగా నీట మునిగిన నారు మడుల నుంచి నీరు తీయడానికి అవకాశం లేని రైతులు మళ్లి నారుమడి వేసుకోవలసిందిగా సూచించారు.నీళ్ళు తీయడానికి అవకాశం ఉన్న పొలాలలో నీటిని వెంటనే బయటకు పంపించి పైపాటుగా 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియ మరియు 1 కిలో పోటాష్ వేసుకోవాలి. కుళ్ళు తెగుళ్ళు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నది కావున ఒక లీటరు నీటికి 2 గ్రా. కర్బెండజిం12%మ్యంకోజెబ్63% (సాఫ్) లేదా 1 గ్రా. కార్బెండజిం 50%%భౌ% (బావిస్టిన్) మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి. అదేవిధంగా ఈ తుఫాన్లు కారణంగా వాతావరణం ఉల్లి గొట్టాల పురుగుకి అనుకూలంగా ఉండటంవలన ఎక్కువగా ఆశించి పంట నష్టాన్ని కలుగచేస్తుంది. కావున నారుమడిలో విత్తనం వేసిన 10 రోజులకు ఒక సెంటు నారుమడికి 100 గ్రాముల ఫిప్రోనిల్ 0.6 శాతం గుళికలు తప్పనిసరిగా వేసుకోవాలి. నాట్లువేసిన పొలంలో నుంచి నీటిని బయటకు పంపిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా, 20కిలోల పొటాష్ అదనంగ వేసుకోవాలి. మరియు ఒక లీటరు నీటికి 2 గ్రా. కర్బెండజిం12శాతం మరియు మ్యంకోజెబ్63 (సాఫ్) లేదా 1 గ్రా. కార్బెండజిం 50 శాతం%భౌ% (బావిస్టిన్) మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు ప్రమీల, వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బమ్మ కుటుంబ సభ్యులను

పరామర్శించిన ప్రసన్న

విశాలాంధ్ర, బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మండలం వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు పోశిరెడ్డి శ్రీనివాసులరెడ్డి మరియు వైసీపీ సీనియర్ నాయకులు పోశిరెడ్డి వెంకురెడ్డి సోదరి వెంకటసుబ్బమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నేడు రేబాల గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.మాజీ మంత్రివైసీపీ రాష్ట్ర పిఎ సి సభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు నిరంజనరెడ్డి,బోగోలు దయాకరరెడ్డి ,పోతిరెడ్డి నాగసుబ్బారెడ్డి ,ముమ్మిడి క్రిష్ణారెడ్డి,పిల్లిమెట్ల శ్రీహరి,వల్లూరు అశోకరెడ్డి, గంపల అంకయ్య మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: NELLORE

O.S.No.648/2023

M/s Union Bank of India, Branch Officeat Trunk Road, rep. by its Branch Manager, SPSR Nellore District.
.... Plaintiff

Vs

M/s Honeys Beauty and Fashions Rep. by its Prop. V.Sudhakar, Nellore.
...Defendant

NOTICE TO DEFENDANT

M/s Honeys Beauty and Fashions Rep. by its Prop. V.Sudhakar, S/o Venkateswarlu, D.No.27-1-74, Opp. Mee Seva, Balaji Nagar Main Road, Nellore - 524002.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంకు లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది **12.2.2026**న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., LLM.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: NELLORE

O.S.No.590/2022

M/s Bank of Baroda, Branch Office, Venkatachalam, Nellore, rep. by its Senior Branch Manager, SPSR Nellore District.
.... Plaintiff

Vs

1. **Shaik Khaja Rasool**
2. **Vadlamudi Naresh**

...Defendants

NOTICE TO 1st DEFENDANT

Shaik Khaja Rasool, S/o Shaik Rahamthulla, Kasumuru Road, Venkatachalam, SPSR Nellore District - 5243020.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంకు లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది **19.12.2025**న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వార గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., LLM.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు

నీటి మునిగిన నారు మళ్ళను పరిశీలించిన బొబ్బెపల్లి

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండలం లోని కొలనుకుదురు, కటుపల్లి గ్రామాల్లో నీటి మునిగిన నారుమళ్ళను సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దిత్వా తుఫాన్ పగబట్టి సర్వేపల్లి నియోజకవర్గంలో నారుమళ్లను ముంచేసి రైతులని నష్టపెట్టినటువంటి పరిస్థితి, దీనితోపాటు లోతట్టు ప్రాంతాలు కూడా మునిగిపోయి, ప్రజలు అస్త వ్యస్తమయ్యారు. తుఫానులు వరదలు వచ్చినప్పుడు ముందు నష్టపోయేది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న రైతులు ఈ రైతన్నను త్వరిత గతిన కూటమి ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు చేపడతామని మనస్ఫూర్తిగా తెలియజేస్తూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో త్వరితగతన రైతులని ఆదుకొని రైతులకు ఎప్పుడు కూడా ఆయన అండగా ఉంటాడని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం మన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కూడా రైతులకి పేదలకి యువతకి అండగా ఉంటుందని అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి కూటమి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తోనే సాధ్యం ఆయనంత ఆయన కృషి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో రైతులను ఆదుకోవడంలో పేదలకు అండగా నిలబడడంలో ఆయన చేయగలిగినంత చేస్తాడని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు ,మనుబోలు మండల ఉపాధ్యక్షుడు కదిర్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్, వెంకటాచల మండలం కార్యదర్శి సందూరి శ్రీహరి, మరియు పొట్లూరి సుబ్రహ్మణ్యం, స్థానిక రైతులు పాల్గొన్నారు

ఆలయంలో చోరీ

విశాలాంధ్ర -వరికుంటపాడు: వరికుంట పాడు మండలం, విరువూరు గ్రామం లో గత అర్ధరాత్రి సమయంలో విరువూరు రామాల యం, మారుతీనగర్లోని రామాల యాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేయడం జరిగింది. అర్ధరాత్రి దాటిన తరువాత ద్వారముల తాళ్ళాలు పగులగోటి ఆలయాల్లోకి చొరబడి విరువూరు లోని హుండీని పగులగోటి సుమారు 15000ల రూపాయల డబ్బుని దోచుకు పోయారు అదేవిదంగా మారుతీనగరలోని హుండీనే ఎత్తుకుపోయారు, ఆహుండీలో సుమారు 35000 రూపాయలు ఉండొచ్చని గ్రామస్తులు తెలియజేసారు, పిదప కోటవర్ధపల్లి లోని చంతలపూడి రత్తయ్య అనే గృహంలోకి ప్రవేచించి వరండాలోని చొక్కా జెబూలోని 1000 రూపాయలు, కూలర్మీద ఇటీవల కొన్నటువంటి కొత్త మొబైల్ ఫోన్ సుమారు 20000 వరకు ఉంటుంది, దానిని ఎత్తుకుపోయారు, చోరీ జరిగినట్లు సోమవారం ఉదయం గుర్తించి పోలీస్ వారికీ తెలియజేయటం జరిగింది.

చంద్రబాబుకి రైతులంటే కనికరం లేదా :కాకాని

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో సోమవారం మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. చంద్రబాబు కి రైతులంటే కనికరం లేదా? అంటూ ప్రశ్నించారు. ద్విత్వ తుఫాను దెబ్బకు దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో జలమయమైన పట్టించుకోలేదని అన్నారు. సోమిరెడ్డికి అవినీతి సొమ్మును దోచుకోవడం దాచుకోవడమే తప్ప ప్రజలపై శ్రద్ధ లేదని విమర్శించారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలకు రైతాంగానికి అండగా నిలుస్తామన్నారు. నారా లోకేష్ రైతుల సమస్యలను వదిలి విమాన సమస్య గురించి మాట్లాడడం జాతీయ మీడియా ఏకీపారేసిందని అన్నారు. తుఫాను దెబ్బకు దెబ్బతిన్న పంటలను నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి,వైకాపా మండల అధ్యక్షుడు శంకరయ్య గౌడ్, చిరంజీవి గౌడ్,తలమంచి సురేంద్రబాబు, శ్రీనివాస నాయుడు,స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లలో వసతులు కల్పించకపోవడం తగదు

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర-కావలి: కావలి :సాంఘ్నీక సంక్షేమ హాస్టల్స్‌లలో వసతులు కల్పించకపోవడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం అందచేసారు. ఈసందర్భంగా ఎస్ మల్లి మాట్లాడుతూ మన జిల్లాలో 150 సంక్షేమ ఎస్‌సి హాస్టల్స్ ఉండగా మొత్తం తీసివేయగా 65 సంక్షేమ హాస్టల్ మిగిలాయని తెలిపారు. కేవలం వసతులు కల్పించక పోవడం, బడ్జెట్ ఉన్నప్పటికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వలన వసతులు కల్పించలేకపోతున్నారని తెలిపారు. కొన్ని హాస్టల్స్‌లో దోమల నివారణకు కిటికీలకు మెస్‌లు, కిటికీలు లేకపోవడం, బాత్ రూములలో తలుపులు లేకపోవడం, తాగడానికి మినరల్ వాటర్ కల్పించకపోవడం వసతులు లేకపోవడం వలన సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చలికాలం దుప్పట్లు లేక విద్యార్ధులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అన్ని వసతులతోటి సంక్షేమ హాస్టళ్ళను తయారు చేయాలని తెలిపారు. అల్లూరు, దగదర్తి మండలాల్లో ఒక్క హాస్టల్ కూడా లేకపోవడం బడుగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ చలికాలం బెడ్‌షీట్‌లతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. పై అధికారుల వద్దకు సమస్యలను తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో . కమతం బాబు, జరుగుమల్లి విజయరత్నం, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలకు రెడ్ క్రాస్ భరోసా

విశాలాంధ్ర-కావలి: 42 గిరిజన కుటుంబాలను పి 4 పథకం క్రింద రెడ్ క్రాస్ దత్తత తీసుకుంటున్నట్లు కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం సన్నీ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం రెడ్ క్రాస్ భవనంలో ఆర్డీఓ మాట్లాడుతూ, కావలి పట్టణ శివార్లలోని చెరువు కట్ట గిరిజన సంఘంలో స్థానిక వార్డు సచివాలయ సిబ్బందితో కలసి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ బృందం సర్వే చేసి 42 కుటుంబాలను గుర్తించిందని అన్నారు. అందులో 10 కుటుంబాలలోని యువతులకు కుట్టు శిక్షణ లేదా ఇతర నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, 30 కుటుంబాలలోని విద్యార్థులకు విద్యాపరమైన శిక్షణ, పాఠశాలకు వెళ్లేందుకు సైకిళ్లను అందజేస్తామని, ఐదుగురు ఒంటరి వృద్ధ మహిళలకు ప్రతీ నెలా బియ్యం, నిత్యావసర సరకులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదుగురు వృద్ధ మహిళలకు రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్ సమకూర్చిన బియ్యం, నిత్యావసర సరకులు, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ ను ఆర్డీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడాలి:సిపిఐ

విశాలాంజ్రథ-నెల్లూరు: మున్సిపల్ కమిషనర్ నందన్ ని కలిసి అర్జీ ఇచ్చిన సిపిఐ, ఇన్సాఫ్ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ నగరంలోని అనేక ప్రదేశాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది పగలురాత్రి తేడా లేదు జనాలు నడిచివెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు ముఖ్యంగా రాత్రి వేళలో ఒక్కొక్క వీధిలో దాదాపు 30 నుండి 40 కుక్కల వరకు తిరుగుతున్నాయి ఈ కుక్కల్ని దాటి పోవాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్నట్టే ముఖ్యంగా ఫ్యామిలీలు పిల్లలతో వెళ్లాలంటే భయంతో అల్లాడుతున్నారు సుప్రీంకోర్టు కూడా కుక్కల నుండి జనాల్ని కాపాడాలని జనసంచారంలో కుక్కలు ఉండకుండా వేరే ప్రదేశాలకు తరలించాలని తీర్పు కూడా ఇవ్వడం జరిగింది అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ప్రజలను కుక్కల భారీనుండి కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్,అహ్మద్ బాషా, రియాజ్,ముష్టాక్,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు

బాప్టిస్ట్ క్రిస్టియన్ ఆస్తులను కాపాడండి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు బాప్టిస్ట్ క్రిస్టియన్ ఆస్తులను కాపాడండి. ముఖ్యంగా సి ఏ ఎం, ఏబిఎం, బీసీ హాస్పిటల్ స్థలాలను పరిరక్షించండి.నెల్లూరులో ఉన్న క్రిస్టియన్ స్కూల్స్ ను, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నెల్లూరు బాప్టిస్ట్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఎన్బీపీపీ ఫోరం చైర్మన్ కోలా రూబెన్ మాట్లాడుతూ బాప్టిస్ట్ క్రైస్తవఆస్తులనుక్రయవిక్రయాలు జరిపేందుకు ఎవరికీ ఏ సంస్థకు అధికారాలు లేవని మద్రాస్ హైకోర్టు 124/94 ద్వారా సంచలనాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. అడ్వకేట్ లోకనాథం మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారము సి ఏ ఎం ఏబీ ఎం బీసీ హాస్పిటల్ ఆస్తులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అలనాడు మిషనరీలు అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని విద్య వైద్య సదుపాయాలు ఉచితంగా అందించాలనే సర్వోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేస్తే ఇప్పుడు కొందరు అన్యాయంగా అక్రమంగా వాటిని క్రయ విక్రయాలు చేస్తున్నారని, ఎవరైనా అలా చేస్తే అవి చెల్లవని తెలిపారు, 42 వ వార్డు ఇన్చార్జ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ సి ఏ ఎం స్కూల్ వలన అనేక ముస్లిం మైనారిటీలు విద్యను అభ్యసించారని, మరలా ప్రభుత్వం జోక్యం చేసుకొని స్కూల్నుపునరుద్ధరించాలని, స్కూలు స్థలాలు అన్యా క్రాంతం కాకుండా కాపాడాలని కలెక్టర్ కోరినట్లు తెలిపారు. అడ్వకేట్ సుధీర్ మాట్లాడుతూ డ్రగ్స్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా సిఎఎం స్కూల్ తయారైందని ప్రభుత్వం జోక్యం చేసుకొని వందల సంవత్సరాల చరిత్ర గల ఆస్తులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బాప్టిస్ట్ నాయకులు ఆశీర్వాదం, అజయ్ భాస్కర్, సక్సేనా, అడ్వకేట్ సుధీర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

గిరిజన యువకుడి పై దాడి

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని ఉలవపాళ్ళ సంగం కు చెందిన గిరిజన యువకుడు చలంచర్ల విజయ్ పై అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ యువకుడు దాడి చేశారు. ఈ దాడిలో విజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. కనీసం హాస్పిటల్ కు కూడా వెళ్ళనీయకుండా అగ్ర వర్ణ యువకుని తరపున బంధువులు అడ్డుకున్నారు. ప్రస్తుతం విజయ్ ఇంటి వద్దే ఉంటున్నారు. విజయ్ గ్రామంలోని కలుజు వద్ద చేపలు పట్టుకున్న సమయంలో ఈ దాడి జరిగినట్లు విజయ్ కుటుంబ సభ్యులు తెలిపారు. దాడి చేసిన యువకునికి పలు మార్లు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేయనీయకుండా స్థానిక వైసీపీ నాయకులు అడ్డుకున్నట్లు సమాచారం..

నూతన విత్తన చట్టానికి వ్యతిరేకంగా ర్యాలీ:రైతు సంఘాలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తన చట్టాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా 2025, విద్యుత్ సంస్కరణల చట్టం 2025 ఈ చట్టాలు భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసి రైతులను అధోగతి పాలు చేస్తాయని,సాంప్రదాయకంగా రైతులు అనుసరిస్తున్న విత్తనాల వాడుక అస్తవ్యస్తంగా తయారవుతుందని కార్పొరేట్ కంపెనీల విత్తనాలను విక్రయించేందుకు ప్రైవేటు వ్యక్తులను ఈ ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని ఆయన అన్నారు.రైతులు పంటలు నిల్వ చేసుకునే %బీజ×% గోడౌన్ల విషయంలో స్పష్టత లేదని 1990 డంకిల్ ప్రతిపాదనలను మించి నష్టదాయకంగా ఈ చట్టాలు ఉన్నాయని,విద్యుత్ సంస్కరణ చట్టం రైతులకు దళిత బడుగు,బలహీన వర్గాల ప్రజలకు స్మార్ట్ మీటర్ల వలన ఎంతో ఇబ్బందికి గురవుతున్నారు.ప్రభుత్వానికి పోటీగా ప్రైవేటు వ్యక్తులను విద్యుత్ వ్యాపారంలో దించబోతున్నదని ఈ విషయాలన్నీ ఆన్లైన్ లో పెట్టి రైతాంగాన్ని సూచనలు సలహాలు అడగడం అన్యాయమని,చదువు తక్కువగా ఉండి అసలే చదువుకోలేని గ్రామీణ రైతాంగం ఈ చట్టాల మీద తమ అభిప్రాయాలను వెలబుచ్చే అవకాశం లేదని ఈ విధంగా ఆన్ లైన్ లో ఇటువంటి ప్రతిపాదనలు పెట్టడం ప్రజా వ్యతిరేకమని వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.భారత దేశంలోని 500 రైతు సంఘాలు ఆల్ ఇండియా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పురపాలక సంఘ బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ బిల్లుల ప్రతులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, రైతు సంఘం ఆత్మకూరు మండల అధ్యక్షులు కృష్ణమోహన్, ఆత్మకూరు మండలం రూరల్ ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు , కౌలు రైతు సంఘం నాయకులు పెంచలయ్య ఆత్మకూరు పురపాలక సంఘ వెంకట్రావు పల్లె రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు రెడ్డి విజయ్ కుమార్ వెంకటేశ్వర్లు చెరువు లోతట్టు ప్రాంతాల భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షురాలు హజరత్తమ్మ, అంబేద్కర్ ధర్మపోరాట సంఘం టౌన్ అధ్యక్షుడు తోడేటి సుబ్రహ్మణ్యం,సిఐటియు నాయకులు నాగేంద్ర, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించి న్యాయం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: తమ స్థలమును ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన, వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని, బట్వాడి పాలెంకు చెందిన గుర్రం ప్రభాకర్ రావు కోరారు. నగరంలోని జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత హరిజనవాడలో, 1997 ఆ సంవత్సరంలో పట్టాలు ఇచ్చి ఉన్నారని తెలిపారు. సర్వే నెంబర్ 513 లో తమ పెద్దల ద్వారా స్థలం, తమకు సంక్రమించిందని తెలిపారు. ఆ స్థలంలో తాము కొంత భాగం నివాసం ఉండేవారమని తెలిపారు. తమ స్థలాన్ని కొంతమంది ఆక్రమణదారులు, పట్టాలను సృష్టించుకుని ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలు కట్టడాలు చేపట్టారని తెలిపారు. ఆక్రమణ విషయమై సంబంధిత మున్సిపల్ శాఖ కమిషనర్, టౌన్ ప్లానింగ్, సర్వేయర్ లకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అయినప్పటికీ ఆక్రమణదారులు తమ స్థలంలో కట్టడాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు తమ సమస్యపై విచారణ జరిపి, ఆ ఆక్రమణదారులు నిర్మిస్తున్న కట్టడాలను తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు.

శ్రీ లక్ష్మిగణపతికి వెండి వస్తువులు వితరణ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: కాకుపల్లి వాస్తవ్యులు ఎస్ వెంకట రెడ్డిమనుజ దంపతులు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి అభిషేక నిమిత్తం సుమారు 698.160 గ్రాములు విలువైన వెండి బక్కెట్ మరియు వెండి చెంబు భక్తి తో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి మరియు పాలకమండలి సభ్యులు దాత గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు.

ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ వితరణ

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని కంపసముద్రం ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ధాత గోపవరం కాంతారెడ్డి ఒక కంప్యూటర్ మరియు ప్రింటర్ ను బహూకరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు పాఠశాల అవసరాలను గుర్తించి సహాయ సహకారాలను అందజేయడం అభినందనీయమని అన్నారు.అనంతరం పాఠశాల సిబ్బంది ధాతను ఘనంగా సత్కరించి పాఠశాల తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

నల్ల బ్యాడ్జిలతో నిరసన

విశాలాంధ్ర-కలువాయి: మన కేంద్రమైన కలువాయి బస్టాండ్ సెంటర్ లో సోమవారం కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో సోమవారంవిలీనం చేయడాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తూ జేవిసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ.ఇందులో భాగంగా కలు వాయి మండల ప్రజలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ నిర్ణయం పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ.వెంటనే ఈ నిర్ణయాన్ని రద్దుచేసి కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు.యువజన సంఘాల నాయకులు.స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు బోధనోపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలం లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల బిరదవోలు చెర్లోపల్లిలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుధాకరరావు అదే మండలం లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, నందివాయ లోని పేద విద్యార్థుల, విద్యాభివృద్ధికి తోడ్పాడాలనే ఉద్దేశ్యంతో ఆపాఠశాల విద్యార్థులకు నోట్స్ లు, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ ఎం ప్రవీణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులతో కమిషనర్ సమీక్ష



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, సెక్షన్ అధికారులు, సూపరింటెండెంట్ లతో సోమవారం కార్యాలయంలోని కమీషనర్ చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిసెంబర్ నెల జీతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరైన వారిని గుర్తించి జీతములు రాయవలెనని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ట్రేడ్ లైసెన్స్ చెల్లించని వారికి వెంటనే నోటీసులు జారీ చేయమని ఆదేశించారు, ఖాళీ స్థలముల పన్నులు చెల్లించని బకాయిదారులను గుర్తించి వారికి కూడా లోక్ అదాలత్ నోటీసులు జారీ చేయమని సూచించారు.నేషనల్ లోక్ అదాలత్ కేసులకు సంబంధించిన సెక్షన్ అధికారులు డిసెంబర్ 13న లోక్ అదాలత్ కు హాజరు కావలసిందిగా ఆదేశించారు. రెండవసారి నోటీసు అందినా కూడా చెల్లించని బకాయిదారులకు తదుపరి చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా బకాయి దారులకు బల్క్ మెసేజ్లు వాయిస్ మెసేజ్ లు ఫోన్ కాల్స్ ద్వారా తెలియజేసి వారు నగరపాలక సంస్థకు బకాయిలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న ఫిర్యాదులను సంబంధిత సెక్షన్ అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించి పిదప ఫిర్యాదు రీఓపెన్ కాకుండా సమగ్రమైనటువంటి చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించి నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ తో సంప్రదించి కౌంటర్ ఫైల్ తదుపరి చర్యలు పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులు, సూపరింటెండెంట్ లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, సెక్రటరీ శ్రీలక్ష్మి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, మేనేజర్ రాజేశ్వరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతు జానీ, అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని జెసికు వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకట రమణయ్య కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన ల్యాండ్ రీ సర్వేలో లోపాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఆ లోపాలతో పాల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జొన్నాడ విజయ్ కుమార్, రాములు, హేమంత్ పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలలో మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-కందుకూరు: ఎం ఎస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ నూతన గృహాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాది రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం కమిట్మెంట్ గా పనిచేసి ఈరోజు నూతన గృహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. వర్ల దేవ దాసు మాదిగ ఏ జిల్లాకి ఇన్చార్జిగా వెళ్ళమంటే ఆ జిల్లా కు వెళ్ళి చిత్తశుద్ధితో పనిచేస్తారని అన్నారు. ఇటువంటి కార్యకర్తలు ఉండడం వలనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు వైకె విశ్వనాథ్ మాదిగ ఎమ్మెస్ జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ ఎం.ఎస్.పి సీనియర్ నాయకులు కూచిపూడి సత్యం మాదిగ ,గొల్లపల్లి శ్రీను మాదిగ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బయకటి బెనర్జీ మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు కరుణ మాదిగ, తబిత మాదిగ జానకి మాల జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ లక్ష్మీనరసయ్య మాదిగ , ప్రకాష్ మాదిగ రాజు మాదిగ ఐజాక్ మాదిగ వందనం క్రిస్టోఫర్ మాదిగ రాష్ట్రమాదిగ కాంతారావు మాదిగ కోటయ్య మాదిగ రాములు మాదిగ నగర అధ్యక్షుడు ప్రభుదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.